ఇంతకాలం కోరుకున్న దారిదేనా .. ఆశలన్ని తీరుతున్న తీరిదేనా ||2||

చుట్టూ ఏమవుతున్నా అంతా నమ్మాల్సిందేనా ఓహో ఇష్టం ఇంకెంతున్నా మొత్తం దాచాల్సిందేనా ..

ఈ వింతలింకేన్ని చూడాలో ...

|| ఇంతకాలం ||

నేర్చుకోనా మెల్లగా మరచిపోవటం మార్చలేనుగా నేనిక మరల ఆ గతం

ఏడు రంగులు వెలిసినా నీ వాన విల్లునా తీపి నింగిపై విడిచిన తేనె జల్లునా

సాగరానికి కౌగిలివ్వని జీవ నదిలాగ ఇంక ఇంకనా..

|| ఇంతకాలం ||

ప్రాణ బంధం తెంచుకో మూడు ముళ్ళతో వీడుకోలనే అందుకే మూగ సైగతో

ఒక్క రాతిరే మనకిలా మిగిలి ఉన్నది తెల్లవారితే చీకటి వెలుగు చేరదు

చిన్ననాటికి నిన్న మొన్నకి సెలవని చేతులూపగల్గానా...

|| ఇంతకాలం ||

చుట్టూ ఏమవుతున్నా అంతా నమ్మాల్సిందేనా ఓహో ఇష్టం ఇంకెంతున్నా మొత్తం దాచాల్సిందేనా ..

ఈ వింతలింకేన్ని చూడాలో ...

|| ఇంతకాలం ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy